కథలకాణాచి

# వన్దణ్ణం

శ్రీ జలసూత్రం రుక్మిణీనాథ్

"ఏమే, రామసీతా–"

దొడ్లో గాడి పొయ్యి దగ్గర నుంచుని కనకమ్మ అంది యీ పిలుపు గదిలో వున్న రామసీతకు వినబళ్లేదు "ఊహూఁ రింగురంగా అంటూ ఏం జేస్తోందో' అనుకుంది "యిదీ మంచిదే అది చూడకుండా వుంటేనే మంచిది నరుడికంట నల్లరాయైనా పగులుతుందిట ఎవరి కళ్లు ఎలాంటివో అనీ అనుకుంది కళాయిలో పులుసు తెర్లుతోంది కరేపాకు, కొత్తిమీరీ ఎప్పుడేసినా వెయ్యవచ్చు సువాసనకేగా ఆకాశానికేసి మెడ ఎత్తింది చేతులు జోడించింది నమస్కరించింది "నారాయణమూర్తీ, తండ్రీ! నీవు చల్లగా చూసి అబ్బాయికి పేరు వస్తే– అంది యింతలో అలికిడి అయ్యింది కోడలు వస్తూందల్లే వుంది అనుకుని చేతులు దించింది రామసీత వొచ్చి నిలుచుంది శాంతంగా బంగారు బొమ్మలాగా

"అప్పుడనగా పిలిస్తే యిప్పుడా అమ్మా రావడం?"

వినబళ్లేదు అత్తయ్యా!

బాగానే వుంది కరేపాకూ అదీ తీసుకురా

కత్తీ కరారీనా" – నవ్వింది

పులుసులో కొత్తిమిరీ, కరేపాకు వెయ్యడం అంటే ఆంజనేయులుకు గిట్టదు వాటి కతను కత్తీ కరారీ అని పేరు పెట్టాడు

'ఊ' అంది కనకమ్మ ఎప్పుడూ ఇది ఇంతే భగవంతుడికి దణ్ణం పెట్టుకోవడానికి కూడా వీల్లేక పోతోంది ఎల్లాగూ ఆలిస్యం చేసే మరీ వచ్చింది కదా! దేముడికి దణ్ణం పెట్టుకున్నాకే రాకూడదూ? కాస్త ఏమన్నా నోరు తెరిచి అందో 'అత్తగారు ముండమ్మా' అంటారు సదేలే అనే వాళ్లకు నోరు వాయీ వుందీ? ఇంతకూ దేముడికి దండం పెట్టుకోవడం పూర్తి కానేలేదు మాయదారి తల్లివచ్చి మొదటికి తెచ్చింది

నారాయణమూర్తీ, తండ్రీ! నువ్వు చల్లగా చూసి ఇవాళన్నా అబ్బాయికి పేరు అదీ కలిసి వొస్తే – సత్తెన్నారాయణవ్రతం చేయిస్తాను ' అనంది

రామసీత కరివేపాకూ, కొత్తిమీరీ తెచ్చింది

అత్తగారు చెంపలు వేసుకోవడం రామసీత చూచింది ఎందుకు చెంపలు వేసుకుంటోందో తెలీలేదు వోవేళ తను పిలిస్తే, వెంటనే రాక, కొత్తిమీరీ కరేపాకు అవీ తెమ్మని చెబితే గానీ తేలేదని కోపమేమో అనుకుంది

'ఏం అత్తయ్యా అలా వున్నారూ' అంది

కనకమ్మ మాట్లాడలేదు

యివాళే నాటకం ఆంజనేయులు మురావాళ్లు ఆడుతున్నారు రామసీతకు ఈ నాటకాలంటే గిట్టదు తరతరాలా శిష్టాచార సంపన్నులయిన వారి యింట్లో పుట్టింది ఆమె ఆమెకు నాటకంలో తన మొగుడు వేషం వేస్తాడంటే ఏమిటోగా వుంది శుభ్భంగా తిని కూచోక లేనిపోని యీ వేషాలు ఎందుకు? అయినా అయిన యింటి వాళ్లు నాటకాల్లో వేషాలు వేస్తారూ? "ఆయన లేడూ, నాటకాల్లో వేషాలు వేస్తాడే, ఆయన పెళ్లాం' అంటే ఎంత అప్రతిష్ఠ? అయినా తన కెందుకు? నోరు మూసుకు ఊరుకుంటే సరి అనుకుంది

ఆయన్ను సగం ఈవిడే చెడగొట్టేది నీ నాటకాలేమిటో నీ గోలేమిటో – బైట ఏమన్నా చెయ్ – యింటి మీదికి మాత్రం తీసుకురాకు అని ఈవిడేమన్నా అంటుందా? ఉఁహుఁ అబ్బాయి స్నేహితులంతా దేముళ్లే వాళ్లొచ్చేది కొంప మీద పడి నానాగత్తరా చేసి పోయేదీనూ పెద్దది కదా తను, 'యిదేమిటి'– అన్నదా ఏమన్నా? నవ్వుతూ చూస్తూ ఊరుకుంది వొచ్చిన వాళ్లలో వో కుంక–

అంజీ! మీ ఆవిడ చీరలూ, నగలూ తేరాదూ అనంటాడూ? తన చీరలూ, నగలూ మాట వాడనవచ్చా? ఉఁ తన కెందుకు? చూస్తూ వూరుకుంటే సరి

'అత్తా! అత్తా!!'

పక్కయింటి వాళ్ల పిల్లవాడు తన కోసమే దా!

రామసీత ఆ పిల్లాడికి ఎదురెళ్లింది సరాసరి మాలిమిగా వొచ్చాడు ఆ అబ్బాయి

వొస్తానే – అత్తా! నే నోటడుగుతా చెప్తావూ? అన్నాడు రామసీత తల ఊపింది

తలూపితే కాదు లేదు అనకూడదు

– తలూపింది మళ్లీ ఆమె

కాదు' అనకూడదు

– నవ్వింది

నవ్వుతా వేమమ్మా ఊఁ–

అసలేమిటో తెలీక పోయె ఊరికే, ఏమిటో చెప్పకుండా వుంటే మరింత నవ్వొస్తోంది ఆమెకు

నిజంగానే నమ్మా!

చెప్పూ మరి

ఇవాళ మన వూర్లో ఏమిటో చెప్పుకో'

రామసీత కర్థం కాలేదు 'తెలీ'దంది

శ్ ఇంతేనా? నే చెప్పనా?'

ఊఁ

నాటకం"

మనసుకు కాస్త హుషారు కావాలన్నప్పుడు పిల్లల దగ్గిరుంటే చాలు, నవ్విస్తారు కాని, వాళ్లే ఓ అప్పుడు తమకు తెలీకుండానే సూటిగా గుచ్చినట్లు మాట్లాడి గిలగిల లాడిస్తారు

పని పిల్లల్లో ఈ ఇది మరీనూ పసివాడు నాటకం పేరెత్తక పోతే హాయిగా ఉండేది పసివాడికి లాలన జరిగేది తనే నాటక ప్రస్తావన తెచ్చివుండేదేమో కూడానూ హృదయశాంతికోసం పిల్లాడే ముందు నాటకం మాట తెచ్చేసరికి రామసీతకు మనసొకలా గయింది తన యిది వాడి దగ్గర వెళ్ల బుచ్చటం దేనికి, దానిమీద చివికి, చివికి గాలివాన కావడం దేనికీ అనుకుంది ఆమె ఏమయినా తను యీ నాలుగ్ఘడియలూ చూస్తూ ఊరుకుండ దలుచుకుంది

ఊఁ

అదేమిటత్తా, ప్రద్దానికీ ఊ ఊఁ' అంటావ్? నవ్వుతూ మాట్లాడవేం?

రామసీత నవ్వింది

అమ్మయ్య! నాటకానికి తీసికెళ్తావన్న మాటే–

పసివాడి దోరణి బోదపడింది వాడూ నాటకం చూడటానికి ఇదవుతున్నాడు తనేం చెప్తుందీ? చూస్తూ వూరుకుంది

ఏమత్తా తీసుకెళ్ల వుటమ్మా అత్తా!

అల్లాగే

నిజంగానా?

పసివాడు రాముడు నమ్మలేక పోయాడు కష్టసాద్యం ఐనవరం తేలిగ్గా వస్తే ఎవరైనా సరే, తొందరగా నమ్మలేరు

రామసీత తలూపింది

ఇంతలో గబ గబా ఆంజనేయులు ఇంటికి వచ్చాడు కొండలు పిండి కొట్టిస్తూన్నట్టు వొచ్చాడు సావిట్లో అతనికి రామసీత కనిపించింది ప్రక్కన రాముడూ వున్నాడు

'మా అమ్మేదీ–? అన్నాడు ఆంజనేయులు

దొడ్లో వున్నారు అంది ఆమె

ఆంజనేయులు సరాసరి దొడ్లోకి వెళ్లాడు కనకమ్మ వంటంతా పూర్తి చేసుకుంది స్నానం చెయ్యబోతోంది

"అమ్మా వంటైందా?

"ఆహా"

"వంట మాటకేంగానీ, చిక్కొటి వచ్చి పడ్డదే

కనకమ్మ తలెత్తింది

"చీరెలు రెండు కావాలమ్మా కాసిని నగలూ కావాలి

"దాన్నడుగు నన్నడగుతావేం

"సడేలే! అది ఇవాళ చెపితే వినేటట్టుందీ

రామసీతకు ఈ మాటలు వినబడ్డాయి సరాసరి వొచ్చింది

"అల్లాగే– ఏం కావాలో తీసుకోండి"

ఆంజనేయులు తెల్లబోయాడు ఇవ్వనంటుందనీ, రగడ జరుగుతుందనీ ఆలోచిస్తూ వొచ్చాడతను ఏమాట మీద ఏ మాట విసరాలో అసలు రగడ ఎలా జరుగుతుందో అదంతా అతను తనలో తాను ఊహించుకున్నాడు అదంతా మబ్బులు తేలిపోయినట్టు తేలిపోయింది

"పద అన్నాడు

రామసీత తన కావిడిపెట్టి తీసింది పక్కకు తప్పుకుంది కొర్నాటి చీరా, ఉప్పాడ చీరా, మరో పట్టు చీరా తీసుకున్నాడు పెట్టి అంతా కెలికాడు పెట్టి మూతపెట్టి వచ్చాడు

"మెళ్లోవి కూడా ఇస్తావా? అన్నాడు

"దాందేముందీ, తీసుకోండి

పేచీ వొస్తుందనుకున్న చోట పేచి రాకపోవడం ఎంతో నిరాశను కలిగిస్తుంది ఎంతో ప్రేమైనా వుండాలి కావలసినంత అసహ్యం అన్నా వుండాలి పేచీ రాకపోవడానికి అసహ్యంతో భార్య ఇస్తే తను తీసుకుంటాడా?

"మరైతే నువ్వుకూడా పెందరాళే తెములు అన్నాడు భార్యతో అతను

రామసీత మాట్లాడ లేదు

"నిన్నే–

ఆమె తలెత్తింది

"నాటకానికి నువ్వు రావా?

"అత్తయ్య కూడా వస్తున్నారా?

"ఏమో!

"నేను, అత్తయ్య ఇంట్లో వుంటాం లెండి

"నువ్వు రావాలి

తను చేసే పని భార్య చూడాలి, సంతోషించాలి, తన్ను మెచ్చుకోవాలి, తనకు ఆమె ప్రోత్సాహం ఇవ్వాలి అని కోరుకోని మనిషి వుంటాడా? ఆంజనేయులు ఆ ఉద్దేశ్యంతో నే అన్నాడు

రామసీత మాట్లాడలేదు

"నిన్నే–

ఈసారి అతని గొంతులో ప్రేమ మ్రోగింది భర్త గనుక దబాయించినట్టు అన్నాడు గానీ

"నేను రాను



''ఏం''

''రాను.''

''ఊం''

''ఏ మాటలండీ ఇవీ? మొగుడు వేషాలేస్తూంటే పెళ్ళాం వచ్చి చూస్తుందీ? చూడొచ్చా?''

''నిక్షేపంగా చూడొచ్చు''

''దానికేం గానీండి. అందరూ పోతే ఇల్లు–''

''మా అమ్మ వుంటుందిగా? యీ మాటలకేం గానీ– నాన్నకపెందరాళే తెములు''

''అవిణ్ణి ఒక్కొత్తనూ వుంచమని పోవటం బాగుండదు. కానీ నా మాట వినండి''

''పోరాదుటే– వాడు అంత ఇదిగా రమ్మంటుంటే–'' అని అందుకుంది కనకమ్మ.

''నేను వెళ్ళనండీ అత్తయ్యా''

''బాగానే ఉంది'' అన్నాడు అతను.

''ఇంతేనమ్మా. ఆడముండలు ఎప్పుడూ ఇంతే. అన్నయ్యను చూడని కాల్చుకు తినలా? ఎక్కడికి పోతై బుద్ధులూ'' అంది కనకమ్మ. ఈ సంబంధం మేనరికం.

''మా అమ్మేం గుడిశేటిది. పది శేటిదీ కాదు– ఆ బుద్ధులు వొచ్చి నేను చెడిపోవటానికి. అవిడేం వేలు పెట్టి చూప్పించుకోలేదు. పరువుగానే వుంది. ఇంతకూ ఆవిడ నీకేం పరాయిది కాదు. సాక్షాత్తూ అన్న పెళ్ళాం'' అంది రామసీత.

''ఆ, అన్న పెళ్ళామే– మేనరికానికి ఓ పట్టున చూప్పుకుందా మా తల్లి! అయినా ఇప్పుడవన్నీ ఎందుకు?''

''అన్నీ అనేదిన్నీ. ఎవరో అంటున్నట్టుండేదిన్నీ. ఇప్పుడవేం నేతీసుకురాలేదు–''

రామసీత ఈ మాటలు ఇంచుమించుగా ఏడుస్తూనే అంది.

''నాకెందుకు. దానిష్టం. దాని మొగుడిష్టం'' అని కనకమ్మ చక్కాపోయింది.

రామసీత అక్కడే నుంచునుంది. దానిష్టం. దాని మొగుడిష్టం. నాకెందుకు అనుకున్నది తను రాకపోతేనేం? వొచ్చి సప్త పితాళ్ళకూ పెట్టకపోతేనేం? కడుపు భగ్గున మండింది. ఆడది. మండి మాత్రం ఏం చేస్తుంది? తన వాళ్ళెవరూ లేని చోట తను నిలబడి వుండాలి, బతకాలి. తన వాళ్ళెవరూ లేకేం? అవటానికి మేనత్తా, మేనత్త కొడుకూనూ. అంతా తన వాళ్ళే కోడలయింది గనుకా, పెళ్ళామయింది గనుకానూ ఈ మాటలన్నీనూ. మేనత్త కదా అని ఏమన్నా వెనకేసుకి వచ్చిందా? పెట్టవలసిన మంగళ హారతులన్నీ పెట్టి వదిలింది కాని.

ఆంజనేయులుకి ఏమి తోచలేదు. సరే అన్నాడు. బరువుగా బైటికి వెళ్ళాడు. తీసిన చీరలూ అవీ మంచం మీదే వున్నవి.

ఆంజనేయులూ, స్నేహితులూ వచ్చారు. నాటకాల మాటలే చెప్పుకుంటూ భోం చేశారు.

## అపర్ణాసేన్ 'సతి'లో షబ్నా

ప్రముఖ దర్శకురాలు అపర్ణాసేన్ దర్శకత్వంలో తయారైన 'సతి' చిత్రం మాంట్రియల్ ఫిల్మోత్సవానికి వెళ్లిందట.

చిత్రం విడుదలకు నోచుకోకముందే మాంట్రియల్ ఫిల్మోత్సవంలో ప్రదర్శనకు వెళ్లిందంటే దర్శకురాలి ప్రతిభ ఏపాటిదో వూహించుకోవచ్చు.

ఈ చిత్రంలో ప్రముఖ నటి షబ్నా అజ్మీ నటించిందట.

షబ్నా - అపర్ణాసేన్‌ల కాంబినేషన్‌లో తయారైన ఈ చిత్రం మాంట్రియల్ ఫిల్మోత్సవంలో అందరి ప్రశంసలు పొందగలదనటంలో సందేహం లేదంటున్నారు. మరి మనదేశంలో ఎప్పుడు విడుదలవుతుందో?

భోజనాలు కాంగానే ఆంజనేయులు గదిలోకి వెళ్ళాడు. మంచం మీద రామసీత పడుకొని వుంది. లోపల్లోపల ఏడుస్తోంది.

''నిన్నే–''

తలెత్తలేదు. ఆమె బయట విడిగా చూపించే వినయం గదిలో చూపబడదు.

''నా మాట వినవూ''

''నే విన్నండీ!''

''నిజం?''

''..........''

''రావూ నాటకానికి?''

''..........''

''నీ ఖర్మ–''

ఆంజనేయులు వెళ్ళిపోతున్నట్టు నటించాడు.

''ఖర్మే మరి–''

ఆంజనేయులు ఇక ఆగలేక పోయాడు. బైట స్నేహితులు కాచుకున్నారు. వాళ్ళేమనుకుంటారు?

''లే అన్నం తినులే''

రామసీత అట్లాగే పడుకుంది. ఆంజనేయులు నించునే వున్నాడు. గదిలో నించోడం చిరాగ్గా వుంది. భార్య పడుకుని మాట్లాడుతుంటే తాను నుంచుని మాట్లాడటం పురుషుడికో సరదా, ఎప్పుడు? తను కోరుకున్నప్పుడు. విశాలమానవత్వం చిలకల్లే వచ్చి వాలుతుందే అప్పుడు. కోపం వచ్చినప్పుడో– ఎందుకూ ఆ మాట?

రామసీత కాలి పట్టా గొలుసు మెరుస్తోంది. చీలమండలకు పైగా ఆమె కాలు పట్టుకొని ఎత్తి వొదిలేశాడు. తక్కుమంది. మంచం పట్టికు కొట్టుకుంది. రామసీత ఏడుపు దిగమింగ లేక పోతోంది.

''లే– అన్నం తినూ''

రామసీత మాట్లాడలేదు.

''అంజనేలూ!''

వాకట్లో స్నేహితులు. ఆంజనేయులు చీరలూ, అవీ తీసుకున్నాడు. వెక్కి వెక్కి ఏడుస్తూ మొహం చాటు చేసుకున్న భార్య కేసి చూడకుండానే వెళ్ళిపోయాడు.

రామసీత ఆ రాత్రి అన్నం తినలేదు. అలిగి పస్తు పడుకుంది.

''ఇంతమంది తినగా లేంది నీవు రావేమే'' అని అత్తగారు అనిపోయింది.

ఆ రాత్రి నాటకం అభాసు అయింది. గొడ్ల పాకను హాలు చేశారు ఆడారు. ఆంజనేయులు బలవంతం మీద ఆడిస్తున్నాడు ఈ నాటకాలు. అతనికి నాటకాలు ఆడించడం సరదా. రంగేసుకుని తనుండటం, మాట్లాట్టం, పోజులు పెట్టడం ఇవన్నీ అతన్ని ఉత్సాహపరుస్తవి. ఎప్పటికయినా స్థానం నరసింహారావంత కావాలని అతని ఉద్దేశ్యం. ఆ పల్లెటూర్లోనే నలుగుర్ని పోగుచేసి, నలుగుర్ని రప్పించి నాటకాలు ఆడుతున్నాడు. మొదట్లోనే హంసపాదు, మొదటి నాటకమే మట్టి కొట్టుకు పోయింది.

ఆ పాత నాటకాలే కావడం, వాటినైనా చక్కగా ఆడలేక పోవడం, రోజూ ప్రత్యక్షమయ్యే వాళ్ళే కావడం, అన్నింటి కన్నా వీటి మీద అసహ్యం పెరగడం– ఇలాంటి కారణాల వల్ల అవి ఎక్కి రావడం లేదు. అతను చిన్నప్పుడు బస్తీలో చదువుకున్నాడు. ఇతని చదువుల కోసం కాపరం బస్తీ కెక్కింది. కొడుకు చదివి ప్రయోజకుడౌతున్నాడన్న ఉబలాటం ఏ తల్లికుండదు? కనకమ్మకూ వుంది'' వాడికేమే మహారాజు. తను సుబ్బరంగా ఇంత తింటాడు. నలుగురికి పెడ్తాడు. చాపా చెడ్డా చదరకు లోటుండదు అన్న ధీమా వుండేది ఆవిడకు. ఇది కాస్త దాచుకునేది కూడా కాదు. నలుగురిలోనూ అనేసేది. నలుగురూ విని ఏమనుకుంటారో అని ఆమె అనుకునేది కాదు. భోంచేసి, టక్కున వక్కపలుకు కొరుకుతూ, కిరీటం సవరించుకుంటూ ఆవిడ ఈ మాట అంటుంటే– ఆమెకు మహేంద్ర పదవి దొరికినట్టుండేది.

ఆంజనేయులుకు ఉండేది ఇది. పైగా తల్లి కూడా అంటోంది. వొళ్ళు వంచి చదవక పోతేనేం– తను ఫైన్ కాగలడు. అయినా వెధవ చదువు. ఎప్పుడూ పుస్తకాలు రుబ్బటం మాత్రం– ఛీ! అతనికి చేతకాదు. ఒరిజినల్‌గా థింక్ చెయ్యాలి. అంతేకానీ, రుబ్బి పరీక్షలు ప్యాసు కావడం అంటే అతనికి నామర్దా. గేమ్సు ఫీ కట్టినందుకుగాను, అతను దాన్ని

# ఒక్క దణ్ణం

సార్థక పరిచే వాడు. రోజూ ఫుట్‌బాల్ ఆడో, మరేమన్నా చేసో దెబ్బ తగిలించుకు రావటము, ఐదో ఫారం పట్టించుకోడమూ పరిపాటి అయింది. మూడు నాలుగేళ్ళు చదువు గుంట పూలు పూసింది "చాప చెడ్డా చదరు" అన్న ధీమా పెరిగింది. చివరికి పేకాటలో మునిగితేలి, ధూమ యజ్ఞంలో నిష్ణాతుడై రోగాలు తగలడం తరువాయిగా మళ్లీ స్వగ్రామం చేరాడు. సైకిలు ఎప్పగలడు. మళ్లీ అతకగలడు. పేకాటలో మంచి ఫామేధా సప్తయజ్ఞం చేసినట్లు ధూమయజ్ఞం చేయగలడు.

స్వగ్రామం వచ్చేకే ఆంజనేయులు ఔపోసన కార్యం జరిగింది. రామసీత కాపరానికి వచ్చింది. మొదట్లో మేనమామ ఏమంటాడో అని అతను అనుకునేవాడు. కాని, పిల్ల నిచ్చుకున్న తరువాత మేనమామ మామగారైనాడు. భూమ్మీద అల్లుళ్ళు మామగారిని గౌరవించడం అపురూపం. గనుక, అతను మామగార్ని సమాన ఫాయతో జమకట్టి భయభక్తుల్ని విడి చేసేవాడు. ఖుషీగా తిని తిరుగుతుండేవాడు.

ఈ పరిస్థితిలో రామసీత కాపురానికి వొచ్చింది.

తన అన్న తన మొగుణ్ణి తేలిగ్గామాట్లాడుతుంటే రామసీతకు మొదట్లో గమ్మత్తుగా వుండేది. తరువాత్తరువాత అన్న అబద్ధాలాడుతున్నాడనుకునేది. చివరికి ఇంత ఘోరకలి ఉందనుకునేది. సహజంగా మొగుడి పక్షమే అయింది. తను మొగుడు పక్షం మాట్లాడటం బాగుండదు కనుకా, సిగ్గు సహజంగా అలుముకుని వుండేది గనుకా ఆమె పెదవి విప్పి మాట్లాడేది కాదు. కాని, మనస్సు మాత్రం మొగుడి పక్షమే వుండేది.

తీర కాపరానికి వొచ్చాక చూస్తే ఇది. చీట్ల పేక ఆడటంలో తన మొగుడు మునిగి తేలి వుంటే ఆమెకు కష్టం వేసింది. ఇంట్లో పదిమంది వున్మాయి జగ్గాయి గాళ్ళను చేర్చి వాళ్ళతో అంతూ పొంతూ లేకుండా పడివుంటే ఆమె మనసు ఒకలాగయింది. సొంత మేనత్త అయి కూడా, అత్తగారు అల్లా వుంటే ఇంకా కొట్టినట్టు అయింది. చివరికి నాటకాల్లో వేషం వేస్తానని మొగుడు అన్న రోజున తల తీసేసినట్టు అయింది. అన్నగారు అన్న మాటల్లో ఒక్కటీ అబద్ధం లేదు. తెలీక తను అన్నను నానా మాటలు అంది.

నాటకం పూర్తి అయిన మర్నాడు ఆంజనేయులు తనలో తాను లేడు. ఓడిపోయిన బిక్కకోపం అతనికి వచ్చింది. అంతుచూద్దామని నిశ్చయించుకున్నాడు. ఏమయినాసరే ఇందులోనే తను ఫైన్ కావాలి. యిదేం తక్కువదా? తెలీక తన భార్య వద్దంటూందికాని వెధవ మంకుపట్టు పట్టుక్కూర్చుని నాటకానికి రాలేదు గాని, వచ్చివుంటే అదీ తనతో కలిసేదే.

ఓ నిద్ర తీసి లేచాక, రామసీత దగ్గరికి వొచ్చింది.

"తెంటానికి ఏమన్నా తేనా?"

రామసీత ఎంతో ముద్దుగా అడిగింది. ఆంజనేయులు ఈ ముద్దును అర్థం చేసుకున్నాడు. సంతోషంతో అతని కళ్ళు సగం మూతలు పడ్డాయి.

"ఏమున్నై?" అన్నాడు.

"అటుకులు పాలల్లో వేశా"

ఆంజనేయులు కళ్ళు ఎగరేశాడు. 'తే' అన్నాడు.

హంస నడిచినట్లు నెమ్మదిగా నడిచి వెళ్ళింది రామసీత. తీసుకొచ్చింది. మంచానికి ఆనుకుని కింద కూచుంది.

"దా" అన్నాడు ఆంజనేయులు.

రామసీత నవ్వింది. నెమ్మదిగా అటుకుల్ని కాస్త కాస్త తీసి అతని నోట్లో పెట్టింది. ఆటుకుల గిన్నె తను తీసుకున్నాడు. నిశ్శబ్దంగా, నెమ్మదిగా తిన్నాడు. ముద్దులైనా కాస్త తనకి పెడ్తాడనుకుంది రామసీత. ఒక్కసారి చురుగ్గా చూచింది. ఆంజనేయు లిదేమీ గమనించనే లేదు. నెమ్మదిగా సిగరెట్టు తీసి అంటించాడు.

"ఇవి మానకూడదండీ!"

ఆంజనేయులు నవ్వాడు. 'పిచ్చిబొందా, నీ మాట నేను వింటాననే' అన్నట్టు అర్థమయింది ఆమెకు.



## సీత x ద్రౌపది

టి.వి. సీత (దీపిక), టి.వి. ద్రౌపది (రూపాగంగూలీ) నువ్వు అపవిత్రురాలివంటే నువ్వు అపవిత్రురాలివని ఒకరిమీద ఒకరు ధ్వజమెత్తుతున్నారట.

'రామాయణ్' సీరియల్ ప్రసారం అవుతున్న సమయంలో సీత బాగా పాప్యులర్ కావటం, రూపాగంగూలీ ఆ స్థాయికెదగక పోవటం తెలిసిన విషయమే. అప్పుడు పైస్థాయిలో వున్న దీపిక- రూపాను చిన్న చూపుచూసేదట.

ఇప్పుడు బాగా పాపులర్ అయిన ద్రౌపది (రూపా) కాల్షీట్లు లేక ఖాళీగా వున్న సీత (దీపిక)ను చూసి పరిహసిస్తోందట.

ఈ రెండు పాత్రలు (ద్రౌపది సీత) చాలా వైవిధ్యమున్నవి అని యిద్దరూ సరిపెట్టుకోవటం లేదు సరికదా తాను సీతాదేవిరూపంలో వున్న పవిత్రురాలినని, కౌరవులచేత అవమానింపబడిన ద్రౌపది అపవిత్రురాలని అంటోందట దీపిక.

దీపిక వ్యాఖ్యకు ఒళ్లుమండిన రూపా-రావణు డి దగ్గర వున్నప్పుడు ఏమైందో సీత పవిత్రత అని మాటలతో కక్ష తీర్చుకుందట.



ఒకరిమీద ఒకరు ఆడిపోసుకోవటం మాని వెండితెర మీద కనబడేందుకు ఎందుకు ప్రయత్నించరు వీళ్లిద్దరూ అంటూ గోల పెడుతున్నారట పెద్దలు. మరి ఎన్నాళ్లిలా వీళ్లిద్దరూ ఒకరిమీద ఒకరు కత్తులు దూసుకుంటారో?

నెమ్మదిగా ఖాళీ గిన్నె తీసుకుని లోపలికి వెళ్ళింది.

* * * * * *

"నేను వినయపూర్వకంగా రొట్టె కోసం వేడుకున్నా. నాకో రాయి లభించింది. ఆంగ్ల జాతి బల ప్రయోగానికి మాత్రమే లొంగుతుంది. భారత జాతికి తెలిసిన ప్రజా శాంతి ఒక్కటే. అది పెద్ద ఖైదు. భారతదేశం ఒక పెద్ద కారాగృహం. నేనీ బ్రిటిషు శాసనాన్ని ధిక్కరిస్తాను. వైస్రాయి కోరే శాంతి, విసుగు పుట్టించే శాంతి. ఆ నిర్బంధ శాంతి మూలంగా భారత జాతి కూపిరాడుట లేదు" అని గాంధీజీ వ్రాశారు.

దండీయాత్ర తప్పనిసరి అయింది. తన వెంట వచ్చే పాదచారులతో దండియాత్ర సాగింది.

ఊరూరా సభలు జరిగై. స్త్రీలు, పురుషులు, పసిబిడ్డ బాలాదీ కదిలారు. తఖీలీలు వడుకుతూనే సభలకు వొచ్చేవారు. లాఠీ దెబ్బలు తిన్నారు. "స్వరాజ్యం కావాలా? ఐతే ఇదిగో లూటీ" అని పోలీసులు ప్రజల్ని పలకరించేవారు. స్త్రీలు, పురుషులు ఉద్యమంలో కెళ్లారు. ఉప్పు తెచ్చారు. తాళ్ళు కొట్టారు. పికెటింగ్ చేశారు. అరెస్టయ్యారు. జైళ్ల కెళ్లారు. భారత భూమిలో దాదాపు డెబ్బయయిదు వేల మంది శ్రీకృష్ణ జన్మస్థానాన్ని అలంకరించారు. తిరిగి వొచ్చారు. ఉప్పు సత్యాగ్రహంలో దేశ జీవనంలో నే మార్పు వచ్చింది.

గాంధీజీ హరిజనుల కోసం ఉద్యమించాడు. అవీ రోజులు.

రామసీతకు గర్భం వొచ్చింది. కడుపుతో వుంటే కాకైనా అందంగా వుంటుందంటారు. రామసీత అసలే అందగత్తె ఏమో మరింత అందంగా వుంది.

ఆంజనేయులులోనూ మార్పు వచ్చింది. అతను రాట మొకటి ఇంటికి తెచ్చాడు. రోజూ పేపరు తెప్పిస్తున్నాడు.

ఇంట్లో శాంతి వాతావరణం వస్తోంది. అప్పుడప్పుడు పేపర్లో పడ్డ జరిగిన విషయాలు ఆమెకు చెప్తుండేవాడు. రామసీత నమ్మేదికాదు. కాని మొగుడి గొంతికలో నిబ్బరం, నిశ్చలత్వం చూచి నిజమే కాబోలు అనుకునేది.

ఆంజనేయులు రాటం వొడుకుతాడు. హరిజనులను చూచి దూరంగా తప్పుకోడు. వాళ్లను ఊత తిట్లు తిట్టడు. మనిషి మారుతున్నాడు. చాటుగా ఓనాడు "వాళ్లను అలా పూసుకు తిరగవచ్చు" అనడిగింది మొగిడ్ని రామసీత.

"ఏం వాళ్ళు మాత్రం మనుషులు కారూ?"

"మనుషులు కాదన్నానా, వాళ్లను ముట్టుకోకూడదుగా."

"అవన్నీ అబద్ధాలు. గాంధీగారు ఏం చెప్పారు?"

"ఆ పటంలో వున్న ఆయనేనా" అంది.

పటం నిదానంగా చూచింది.

రామసీత చాలాసేపు నిదానంగా ఆలోచించింది. అప్పట్నుంచి పాలేరు కుర్రాళ్లనూ, చాకలిదాన్ని ఎవర్నీ కోప్పడ్డం, కసరటం మానుకుంది.

ఆంజనేయులు హరిజనుల్ని గుళ్లలోకి రానివ్వాలని నలుగురితో అనడం ప్రారంభించాడు. నలుగురూ తలో మాట అన్నారు. నలుగు రైదుగురు చేసావులే నిర్వాకం కట్టిపెట్టు అని సలహా ఇచ్చి చక్కా పోయారు. యాదవ ముసలం పుడుతుందన్నారు శాస్త్రులుగారు.

ఆంజనేయులు విడిచి పెట్టలేదు.

భగవద్గీత తెచ్చాడు. చూపించాడు. శాస్త్రుల్లుగారేమన్నారంటే "ఇదంతా నిజమే. ఈ యుగంలో మాట కాదిది" అన్నారు. బహు నెమ్మదిగానే అన్నారు.

"ఐతే ఎందు కిది" అని నేల్నెట్టి కొట్టాడు ఆ పుస్తకాన్ని ఆంజనేయులు.

దాంతో శాస్త్రులు చక్కాపోయాడు.

"పెద్దవాడితో నీ కెందుకురా" అంటూ కనకమ్మ వచ్చింది.

"పెద్దతనం దక్కించుకుంటేనే పెద్దతనం నిలుస్తుంది" అన్నాడు ఆంజనేయులు.

"బిడ్డా పాపా కలవాళ్లం భగవత్‌గీతను నేల్నెట్టి కొట్టొచ్చురా" అన్నది ముసలావిడ.

రామసీత కడుపుతో వున్నప్పటినుంచీ యింట్లో తొట్టి మంచం వేసినట్టుగానే అనుకుంటోంది ఆవిడ. ఆంజనేయులు శాంతించి మళ్లీ రాటం దగ్గరికి వెళ్లాడు. పది పోగులన్నా తీయలేకపోయాడు. ఆసు తీసుకొచ్చాడు. ఎనభై పోగులూ పోసి ముడి వేస్తూ కూచున్నాడు. కనకమ్మ పక్క ఇంటికి పెత్తనానికి వెళ్లింది. రామసీత వచ్చి పక్కనే కూచుంది. ఆంజనేయులు తలెత్తి చూచాడు.

"వాళ్లను గుళ్లలోకి రానివ్వాలా?" అంది.

"వాళ్లకు మాత్రం దేముడు కాదూ"

"రానిస్తే విగ్రహం మైల పడిపోదూ"

"మనిషి వొస్తే విగ్రహం మైలపడుతుందటే పిచ్చిదానా? యివన్నీ మనం పెట్టుకున్న అడ్డంకులు. మనుషులందరూ ఒకటే, అందరికీ అన్ని నీళ్ళు వుండాలి" అన్నాడు.

రామసీత ఆలోచిస్తూ కూచుంది. నిజమే కష్టం సుఖం అందరికీ ఒకటే.

"ఐతే అందరూ గుళ్లోకి పోవచ్చా".

"ఆ".

చిలప పూర్తి అయింది. నెమ్మదిగా ఆసు నుంచి చిలప తీశాడు. బరువు నిట్టూర్పు విడిచాడు. "నేనోటిచెప్తా వినవే- మనం పోవచ్చు కదా గుళ్లల్లోకి? రోజు పోతున్నామటే? మనం పోం, పోతానన్న వాణ్ణి పోనీం" అన్నాడతను.

"పోకేం పోతున్నాంగా ముక్కోటికి".

"ముక్కోటి శివరాత్రీనూ! మిగతా రోజులో....?" నవ్వాడతను లేచాడు. రామసీత లేచింది. బుడ్లలో చమురు పొయ్యాలి. సందె కసవు వూడ్వాలి. బుడ్లలో చమురు పోస్తూ ఆలోచించుకుంటోంది. "మనం వెళ్లొచ్చు గదా గుళ్లల్లోకి? రోజు వెళుతున్నామటే-" అన్నమాట రామసీత చెవుల్లో మోగుతోంది.


ఇక నుంచీ శుక్రవారం అమ్మవారి గుళ్లోకి వెళ్లాలి.

కనకమ్మ వచ్చింది. సందె కసవు వూడ్చి ముగ్గులు వేసి వుంది. తను వేస్తుందిగా. నెలలు వస్తున్నాయి కదా. ఏం అంత తను వెయ్యకపోతే? "అంత తొందరేమొచ్చిందమ్మా రానా, వెయ్యనా?" అంది. రామసీత తలెత్తి చూసింది.

"శుక్రవారం శుక్రవారం గుళ్లోకెళదామా అత్తయ్యా" అంది.

"వెళ్లినట్టే వుంది. అంత మాత్రం గీత కూడానా? మనబోటి వాళ్లకు కైలాసం" రామసీత యీ మాటా శ్రద్ధగా వింది.

అవును. అన్నయ్యా ఇదే అన్నాడు. "గుడీగిడి



మీరు పొండి నేను చేలో కి పోతా నాకు చేనే దేముడు అంటాడు అన్నయ్య.

స్నానం చేసి వొళ్ళు తుడుచుకుంటుంటే మరొకటి తట్టింది.

"అసలు గుళ్ళోకి వెళ్ళకపోతేనేం? జరగదా? ఇప్పుడు మాత్రం అందరూ వెళుతున్నారా?దేముడు ఏమన్నా చేస్తే? ఏమిటో నమ్మా. నాకెందుకొచ్చింది? అనుకుందిమళ్ళీ. ఉతికిన చీర, రవికతో వచ్చి మిఠాయి పొట్లంలాగా కూర్చుంది. ఆలోచన సాగుతూనే వుంది.

వాళ్ళు మరీ అసహ్యంగా వుంటారు. మురికి వోడుతూ వుంటారు. పది చీరలు లేకపోతే తను మురికి వోడుతూనే వుంటుంది. ఈ మాట తోచగానే ఆమె మనసు జలదరించింది. యిహ ఇది ఆలోచించుకోకూడదనుకుంది.

ఆంజనేయులు వొచ్చాడు. భార్యాభర్తలిద్దరూ ఏకపంక్తిన భోజనం చేశారు. గర్భిణి అయినప్పటి నుంచి రామసీత మొగుడితో పాటే అన్నానికి కూచుంటోంది. అన్నం తిని గదిలోకి వెళ్ళింది. నిద్ర పట్టలేదు. సాయంత్రం వచ్చిన పేపరు చదువుకుంటున్నాడు ఆంజనేయులు.

"ఏమండీ, గుళ్ళలోకి వెళ్ళకపోతేనేమండీ!"

"ఏం వెళ్ళకపోతే-" అన్నాడు పరధ్యానంగా.

"ఐతే గిరిజనులకు గుళ్ళు తెరవకపోతేనేం?"

"అమ్మయ్యో అది చేసి తీరాలి".

"దరిద్రులకు అన్నం బట్టా తృప్తిగా వొచ్చేట్టు చేస్తే చాలదూ?"

ఆంజనేయులు ఇది ఆలోచించలేదు. భార్య కొత్తగా మాట్లాడుతోందనిపించింది. అతనేమి సమాధానం చెప్పలేదు. ప్రోత్సాహకరంగా మాట్లాడబట్టి, కాస్సేపు చూచి రామసీత అటు తిరిగి పడుకుంది.

రాత్రి అంతా నిద్ర పట్టలేదు. తెల్లారింది. అన్నా, వొదినా వొచ్చారు. చలిమిడీ అదీ తెచ్చారు. పురిటికి తనని తీసికెళ్ళడానికి వచ్చారు. అన్ననూ, వొదినీ చూడగానే రామసీత మొహం చాటంతయింది. విచ్చిన పెద్ద చామంతి పూవులా వుంది ఆమె.

వొదినగారూ, పక్క ఇంటి ఆవిడా సూడిదలు నలుగురికీ పంచారు. ప్రయాణం. తల్లి "నాదేముంది నాయనా, మీ ఇష్టం, మీ బావ యిష్టం". అంది- కొడుకు నాదేముంది. మీ చెల్లెలి యిష్టం, మీ మేనత్త యిష్టం" అన్నాడు. వొచ్చుందాలతో ఆ రోజుకి ప్రయాణం చెడింది.

"ఏమండీ"

ఆంజనేయులు తలెత్తి చూచాడు.

"మిమ్మల్నే"

"ఏం"

"మిమ్మల్ని విడిచిపెట్టి వెళ్ళటం అంటే ఏమిటో గా వుందండీ!" అంది రామసీత.

ఆంజనేయులు నవ్వాడు. ఆ నవ్వు గమ్మత్తుగా వుంది.

"ఏం నవ్వుతారు" అంది.

"లోపల వెళ్ళాలనేమో తొందరున్నూ, పైకి పై పై ప్రేమలూనూ".

రామసీత మనసు చివుక్కుమంది. తను ఎంత ప్రేమగా అడిగిందో అంత ప్రేమగా అతను వుంటే అయ్యో రాతా! స్త్రీ పురుషులు కోరుకొనేది ఇదే. సామాన్యంగా లభ్యం కానిది ఇదే.. వెళుతూ కూడా నొప్పి తోటే వెళ్ళాలని రాసుంది కాబోలు అనుకుంది. వొచ్చిన వూహను ఆమె మింగింది.

"ఈ మాటలకేం కానీండి-"

"అంత వచ్చి అబద్ధాలా?"

రామసీత ఏమీ అనలేదు. హరీ లేదచ్చుతా లేదన్నట్టు వూరుకుంది. ప్రేమ వుంటే ఏమన్నా అనవచ్చుగాని ప్రేమ కరువైన చోట 'ఆ' అంటం అన్యాయం. 'నారాయణా' బూతు మాటే.

"ఏమండీ తీరుబడైనప్పుడు నన్ను చూడటానికి రారూ?" అంది మళ్ళీ.

"ఎప్పుడూ నాకు తీరుబడేగా!"

లాభంలేదు. ఎత్తు ముదురుతోంది. రామసీత కట్టి పెట్టింది. రామసీత ప్రయాణం అయింది. వెళుతూ వెళుతూ గాంధీ బొమ్మ దగ్గర ఆగింది. ఆ బొమ్మను చూస్తుంటే ఆమెకు ఏదో శాంతంగా వుంటుంది. దరిద్రనారాయుడి బొమ్మను తీసుకెళ దామనుకుంది. తరువాత వేరే కొనుక్కోకూడదా అని అనుకుంది. నిద్రపోతున్న మొగుణ్ణి లేపి చెప్పింది. అతను నిద్ర మత్తులోనే తల వూపాడు. అత్తగారితో చెప్పింది. "సుఖంగా వెళ్ళి లాభంగా రామ్మా" అంది. మళ్ళీ గదిలోకి వచ్చింది. మొగుడు లేస్తాడనీ, కొంత దూరం వస్తాడనీ, అనుకున్న ఇది రాత్రే పోయింది. మళ్ళీ చెప్పి రావటానికి వెళ్ళింది లేపింది.

వెళుతున్నా" అంది ముద్దుగా.

అతను తలెత్తి సరే అన్నాడు. ఆమె చిన్నపుచ్చుకుంది. నవ్వుతూ సంతోషంగా పుట్టింటికి వెళ్ళే ఇది తనకు లేదు అనుకుంది.

"గాంధీగారి పఠం తీసికెళ్ళనా?" అంది. లేచి "వొద్దు నాకు ఉండాలి అంటాడనుకుంది."

"ఊ" అన్నాడు మొగుడు.

పఠం దగ్గరికి వెళ్ళింది. "ఇక్కడే ఉండనీ, వేరే కొనుక్కుంటాలే అనుకుంది. బండి ఎక్కింది. బండి కదిలింది.

"అత్త వెళుతోంది. అత్త వెళుతోంది అంటూ రాముడు ప్రక్కింటి వారబ్బాయి నాలుగడుగులు వచ్చాడు.

★ ★ ★ ★

రామసీత చురుకైన పిల్ల. కిలకిలా నవ్వుతుంది. అన్యాయం అని తోస్తే ఎంత వారినయినా ఉన్న మాట అనేస్తుంది. ఎంత ఆకాశం విరిగి మీద పడుతున్నా తొణకదు. కలుపుగొట్టుతనంగా వుంటుంది. అలాంటిది బండి కదిలాక కూడా స్తబ్దుగా వుండేటప్పటికి వొదినగారు ఆశ్చర్యపడింది.

"అత్తవారింట్లో చాలా మారావమ్మా!" అన్నదామె రామసీతను. రామసీత నవ్వింది.

"నేను గ్యాపకం వున్నానటమ్మా?" అన్నాడు బండి తొట్లోంచి నాంచారి.

"ఎందుకు జ్ఞాపకం ఉండర్రా" అంది.

"కోడె దూడ పెద్దదయిందా?" అంది.

"ఆ"

"ఏరా అన్నయ్యా-" అంది అన్ననుద్దేశించి. మళ్ళీ ఆగింది.

"ఏమిటీ-" అన్నాడు అన్న.

"అబ్బే ఏంలేదూ" అంది.

అన్నా వొదినా మొహాలు మొహాలు చూచుకున్నారు.

పుట్టింటికి చేరింది. "రామసీతొచ్చింది, రామసీతొచ్చింది" అని నలుగురు అమ్మలక్కలూ

# అమితాబ్‌తో నీలమ్





'బి' గ్రేడ్ చిత్రాల్లో నటించకూడదనుకున్న నీలమ్‌కు ఏదైతే తాను సంపాదించాలనుకున్నదో అది సాధ్యపడిందట యిప్పుడు. అమితాబ్ బచ్చన్, మిథున్ చక్రవర్తిలతో రెండు చిత్రాల్లో నటిస్తోందట. అంతకు ముందు 'బిల్లో బాద్‌షా' చిత్రంలో నిర్మాత తనను మోసం చేశాడని, గోవిందకు యిచ్చినంత అవకాశం కూడా తనకు యివ్వలేదని ఆరోపించిన నీలమ్ మరి ఈ 'ఎ' గ్రేడ్ చిత్రాల్లో ఏ విధంగా నటిస్తుందో వేచి చూడాలి!

## అనితారావు ప్రతిభ

తమ క్రీడాకారుల ప్రతిభను చూసి కోచ్‌ల ముఖాలలో ఆనందం వెల్లివిరియటం సహజమే. కాని తన కోచ్ ముఖంలో ఆ నవ్వు మాయం కాకుండా ప్రతిభను చూపగల క్రీడాకారిణి అనితారావుట.

5.2" అడుగుల ఎత్తువుండే ఫుట్‌బాల్ ఛాంపియన్ అనితారావు ప్రతిభ కోచ్‌రాల్ఫ్ ఎంజెల్ మెయర్‌ను సంతృప్తి పరుస్తోంది.

దాదాపు తన జీవితంలో సగభాగాన్ని ఫుట్‌బాల్ ఆటకే అంకితం చేస్తున్న రావ్ హైస్కూలు స్థాయి నుంచే తన ప్రతిభను కనబరుస్తోంది. ఈమె ప్రతిభనుచూసి మెచ్చి ఎంజెల్ మెయర్ ఆమెను తనశిష్యురాల్ని చేసుకున్నాడు.

తన శిక్షణలో మంచి క్రీడాకారిణిగా చేసి యిప్పుడామె ఆటలో చూపే నేర్పరితనాన్ని చూసి ఆనందంగా నవ్వుకుంటున్నాడు.

ఫుట్‌బాల్‌నే కాకుండా ఈమె టెన్నిస్ కూడా ఆడగలదట. సబర్బన్‌సౌత్ కాన్ఫరెన్స్ టైటిల్‌ను కూడా గెలుచుకుంది.



ఈ రెండు ఆటల్లోనూ చాలా తేడాలున్నప్పటికీ, ఒకే విధమైన ఉత్సాహాన్ని చూపిస్తానంటోంది. టెన్నిస్ ఆటను అఫెన్సివ్‌గా ఆడుతానంటూ, ఈ ఆటలో వ్యక్తిగతమైన ఒత్తిడికి లోనుకావాల్సి వుంటుందని, కాని ఫుట్‌బాల్ ఆటలో జట్టును దృష్టిలో వుంచుకోవాల్సి వుంటుందని అనితారావు తన మాటల్లో చెప్తోంది.

తాను ఎత్తుగా లేకపోయిన కారణంగానే బాస్కెట్‌బాల్ పట్ల ఒక విధమైన అయిష్టత చూపుతున్నానని, రెండు ఆటలు (అంటే ఫుట్‌బాల్, టెన్నిస్) ఆడుతూ వుండే తాను మరో ఆటమీద దృష్టి మళ్లించటం అంతతేలికైన పనికాదని, అయినప్పటికీ కృషి చేసి, దానిలో కూడా ప్రతిభ చూపేందుకు ప్రయత్నిస్తానంటోంది ఉత్సాహమే ఊపిరిగా తలచే 'అనిత' ఆనందంతో!

ఇటువంటి ఉత్సాహవంతులైన క్రీడాకారులు వుంటే కోచ్‌లకు ఎప్పుడూ ఆనందమే మరి!

చేరారు.

రామసీత వచ్చినప్పటి నుంచీ పనిపాటల వాళ్లను ఏమన్నా మాట అనదు. అననీదు.

చాకలామె రోజువారి ఫుతుక్కు వచ్చింది. "ఏమే-" అని వొదిన పిలిచింది. వెంటనే వెళ్లింది రామసీత. "వాళ్ళూ మనలాంటి వాళ్లే వొదినా. ఎందుకలా అంటావ్-" అంది. వొదినా, చాకలామె ఇద్దరూ తెల్లబోయారు.

చాకలామె బట్టలు తీసుకు వెళ్లిపోయాక వొదినగారు దొడ్లోపడి రుంజుకుంటోంది.

"ఏమన్నావే ఏమిటే?" అని తల్లి అంది.

"ఏమీ అనలేదే-"

"ఏమో మరి దొడ్లోపడి సణుక్కుంటోంది" అంది ఆమె.

రామసీత నేరుగా దొడ్లోకి వెళ్లింది.

"ఏమమ్మా నేనేమన్నాననీ-" అంది.

"నేను మాత్రం ఏమన్నానమ్మా"

"వాళ్ళూ మనలాంటి వాళ్ళు అన్నందుకేనా ఇంత ఇదీనూ" అంది రామసీత.

"దాం దుంప తెగిరి! దాన్ని ముందు పెట్టుకొని అంటేగానీ తోచటల్లేదటమ్మా"

"........"

"ఇక మళ్లీ అనగలమా. అలుసుకామటమ్మా, నువ్వు చెప్పు"

"మాట అనగాలేంది, అలుసౌతామనేనా అమ్మా" అంది రామసీత.

"పురెక్కించకు తల్లీ. ఇప్పటికే వాళ్ల కళ్ళు నెత్తిమిదికొచ్చె. నీబోటి వాళ్ళు కూడా కలిస్తే" అందామె.

"మడి కట్టుకొని మంచి నీళ్ళు తెచ్చుకుంటున్నాసరే. కాస్త దూరంగా పొండర్రా అంటే - అమ్మో, వాళ్ళు వింటారా? ఎదురు నవ్వుతారు. నీ దారిన నీవు పోమ్మా అంటారు" అంది వొదిన. వాళ్ల పల్లదనం చూచావా అన్నట్టు.

"పాపం" అంది రామసీత.

"ఈ ఇది సాయంత్రందాకా నలుగు పడింది. పెద్దలు నలుగురు అలా అనకూడదని రామసీతనే కోప్పడ్డారు.

పాలేళ్ళు, చాకలామె మొదలయిన వాళ్ళు ఆమెతో కష్టాలు, సుఖాలు చెప్పుకునేవారు. చిరుగుల చీరతో పాలేరు నాంచ పెళ్ళాతురు వస్తే తన చీరల్లో కాస్త గట్టిది చూచి ఇచ్చింది. నల్లరాయిలాంటి వాళ్ల ఎదాన కొట్టిందని ఆరోజు మాట పడిందామె. "ఇస్తే ఇచ్చావే మీరు కూడా ఇవ్వరాదూ" అంది.

క్రమక్రమంగా నెలలు నిండుతున్నాయి. "నీకెందుకు, నువు కూచోవే" అన్నా, పనిలో కొచ్చేది. "కూరలు తరగడమైనా సరే చేస్తాను. ఊరికే కూర్చుని తింటం తప్పుకాదూ" అనేది.

మొగుడు చూడ్డానికి రాలేదు. ఉత్తరమన్నా రాయలేదు.

వోసారి రమ్మని రాయిద్దామని ఆమె చాలా అనుకుంది. ఎటూ పోయి ఎటు వచ్చి వికటిస్తుందో అనీ అనుకుని ఊరుకుంది.

మొగుడు ఒక్కసారన్నా వచ్చి మనసారా మాట్లాడితే చాలా సంతోషించేది. నిజమే, కొన్ని ప్రాణులు సంతోషించడానికీ, సుఖపడటానికీ పుట్టవు. సుఖానికై వెంపరులాడుత్తై గాని, సుఖం అనేది దక్కదు. ఆరాటమే మిగులుతుంది.

మొగుడు ఉత్తరం ముక్క రాయడని తేల్చుకుంది.

తాను రాద్దామని నిశ్చయించుకుంది. తప్పేంలేదుకదా. మొగుడికి పెళ్లాం రాయడం తప్పా? ఉత్తరం ఎల్లా రాయాలో తోచలేదు. ఎలా ప్రారంభించాలో ఎంత సేపటికీ అంతు పట్టలేదు. ఎల్లాగో అల్లా నాలుగు బంతులు రాసింది. పాలేరుచేత పోస్టులో వేయించింది. ఎన్నాళ్లకూ సమాధానం రాలేదు. లాభం లేదనుకుంది.

రామసీత ప్రసవించింది. మొగపిల్లాడు. తల్లి పోలికే అంటే తల్లి పోలికే అన్నారందరూ. తనకూ అట్లాగే వుంది. ఐనా పెద్ద నెలలో గుడ్డును చూసి ఎలా పోలికలు చెప్పడం? పిల్లాణ్ని చూస్తున్నకొద్దీ చూడబుద్ధి పుడుతోంది. ఆ చిట్టి ముండ గుప్పిళ్ళు బిగపడతాడు. వొళ్ళు సాగదీసుకుంటాడు. బుల్లి నోరుతో కళ్ళు మూసుకుని ఏమిటో వెతుకుతాడు. మొగపిల్లాడు పుట్టాడని ఆంజనేయులుకు కబురు చేశారు. అతను రాలేదు. కాని వెళ్లినవాళ్ళు అతను మళ్లీ నాటకాల్లో పడ్డాడని, యీమధ్యనే నాల్గెకరాలు అమ్మాడనీ వార్త మోసుకొచ్చారు. పెద్ద పురిటి బాలింతరాలు రామసీత యిది విని ఉన్నది కాస్త క్షవరం ఐపోతోందని మథన పడింది.

"పోతే పోయింది. ఆయన కుదురుగా వుంటే" అనుకుంది.

నెల పురుడు వెళ్లింది. ముత్తవతల్లి బిడ్డడికి చేతికి వొత్తులూ అవీ చేయించి పెట్టింది. తండ్రితో శతపోరి రామసీత కొడుకు మొలకు గజ్జెలు చేయించింది. గుడ్డ టోపీ, చొక్కా తొడుక్కుని పసివాడు తొట్లో గిలక్కాయలు చూచి సంబరపడుతున్నాడు. ఓరోజు మధ్యాహ్నం భోజనాలు చేసి ఆడవాళ్లందరూ సావిట్లో కూచున్నారు. లోకాభి రామాయణం విడిపడ్డది. ప్రవాహం వెళ్లి వెళ్లి ఆంజనేయులు మీదికి వెళ్లింది.

"ఇప్పటికైనా వొచ్చాడేమో చూచావా?" అంది రామసీత తల్లి. ఆవిడా పెద్దదయింది. పచ్చగా, పార్వతీదేవిలాగుంటుంది. పొద్దున్నే ఆమె ముఖం చూచినా చాలు, పాపాలు పరిసిపోతయ్యంటారు అందరూ. ఆవిడ కెప్పుడూ ఇదే దిగులు. ఒక్క కొడుకూ, వొక్కత్తే కూతురునూ. దేముడి దయవల్ల కలిగిన యింట్లో పుట్టి కలిగిన యింట్లోకే

వొచ్చింది. పుట్టింటివారు ఆమెకు పసుపూ, కుంకం కింద నాల్గెకరాలు కూడా యిచ్చారు. కొడుకు నలుగురితో పాటు సంసారం చేస్తున్నాడు. మొగుడు ఏమీ తక్కువవాడు కాదు. నాలుగట్టాలు నలుగురికి చెప్పి అవుననిపించుకున్నవాడే ఒక్క కూతురుంటే - అది యిల్లా తయారైంది.

దాని కడుపున గూడా ఓ కాయ కాచిందిగదా అని సంతోషించింది ముసలమ్మ. అల్లుడు తడిసిన నులక్కుక్కలాగా ఎప్పుడూ బిర్ర బిగిసే వుంటాడు. అదో వినపన కొయ్య. రామసీత అక్కడే కూచుని పిల్లాడికి ఊలు టోపీ కుడుతోంది.

నెమ్మదిగా "అమ్మా!" అంది.

తల్లి తలెత్తి చూచింది. ఎంత సేపటినుంచో మాట్లాడని రామసీత నోరు విప్పేసరికి తల్లీ, వొదినా అమె కేసే చూచారు.

"నా పెళ్ళప్పుడు ఏమయిందే?" అంది. ముసలమ్మకు అర్థం కాలేదు. ఆవిడ శూన్యంలోకి చూస్తోంది. అమె ముఖాన పెద్ద కుంకుమబొట్టు మెరిసింది. తల్లిని తాను అడిగేది అర్థం కాలేదనుకుంది రామసీత.

"మేనరికం నీవు వొద్దన్నావా?" అనడిగింది రామసీత.

పార్వతమ్మకు చిత్రం వేసింది. తన కూతురు తనను నిగ్గ తీస్తోంది. మంచో, చెడో జరిగిపోయిన సంగతిని అసలు వాళ్ళు అందులో తమ బిడ్డలు వొచ్చి నిలవేసి అడిగితే జవాబు చెప్పడం కష్టం.

"ఎందుకే యిప్పుడవన్నీను" అంది. ఆవిడకు పాత కథ కళ్ళముందు తిరుగుతోంది. తాంబూలాలు ఆ రోజున పుచ్చుకుంటారు. తనకు సుతరామూ ఈ. మేనరికం యిష్టం లేదు. 'మా అక్కయ్య' అన్నాడు తన భర్త. అప్పావధాన్లుగారంటే ఆ ప్రాంతాల్లో పేరెన్నికగన్న మనిషి. చిన్నప్పుడు ఆయన కనకమ్మ అక్కగారింట్లో వుండి తింటూ వేదం చదువుకున్నాడు.

"మా అక్కయ్య వుసూరుమంటుంది" అన్నాడాయన.

"పిల్ల ఉసూరుమనదూ" అంది తను.

కాబోయే అల్లుడు వీధి అరుగుమీద ఎవర్నో యిద్దరు ముగ్గుర్ని చేర్చాడు. తువ్వాలా తలకు చుట్టాడు. బీడీ అంటించాడు. నాటకాల్లో పద్యాలు పాడుతున్నాడు. అప్పుడు నేలను నాకే వార గోచీ, వల బనీనూ, బనీను కనబడేట్టు సన్నని చొక్కా, నుదురుమీద పడే క్రాపింగూ, లుంగ చుట్టి ఉత్తరీయం మెడను వేసుకోడమూ, ఎంతెంత వాళ్ళనూ లుస్కారించి మాట్లాడ్డమూనూ అయ్య పని-అప్పావుధాన్లుగారు కాస్సేపు మాట్లాడలేదు.

"చదువూ సంధెలు లేకపోతే పోయింది. కుదురైనా లేదు గదా" అంది తను.

ముసిలాయన ఆలో చన్లో పడ్డాడు.

అరుగుమీంచి ఝుమ్మని పద్యం మోగుతోంది.

"ఈ, కుండలి నన్ను దా గరిచె
కృరత నింక మనంగ జాలనో
అంద జయాన!"


"వీధిలోకి వెళ్ళి అల్లుణ్ణి దర్శనం చేసుకు రండి. రేపు కాళ్ళు కడిగి నెత్తిన చల్లుకుందురు గాని!" అంది.

అవధాన్లుగారు ఉక్కిరి బిక్కిరైనారు.

"ఎప్పుడో మీ అక్కయ్య ముక్కుల్లో చీమిడి తీసేసిందని- కడుపున పుట్టిన బిడ్డ గొంతుక పిసుకుతారుటండీ!" అంది.

ఇంతలో రామసీత అక్కడికి వొచ్చింది. "రా అమ్మా!" అని తండ్రి కూతుర్ని వొళ్ళోకి తీసుకున్నాడు తల నిమిరాడు.

కళ్ళల్లోకి చురచురా చూచి పార్వతమ్మగారు అక్కడి నుంచి వంటింట్లోకి వెళ్ళింది, యింట్లో




అలికిడైతే.

"ఏరా అన్నయ్యా" అంటూ కనకమ్మ వొచ్చింది. తాంబూలాలుచ్చుకున్నారు అనాడు. ఇదంతా ఆమెకు కళ్ళక్కట్టినట్టు కనిపించింది. ఫలితం గూడా చూస్తున్నదేమో, కళ్ళంబడి నీళ్ళు వొచ్చె. చెంగుతో తుడుచుకుంది. ముసిలాయన యింతలో ఎందుకో పిల్చాడు. దొడ్డి వసారాలోకి అమె వెళ్ళిపోయింది.

"ఏమే అమ్మా!" అంది రామసీత.

"నిజమేనే అమ్మా. ఒద్దన్నాను" అని వెళ్ళింది పార్వతమ్మ. ఆమె గొంతుకలో ఏదో ఉండనిండి మాట పెగిలి రాలేదు.

రామసీత అత్తారింటికి ప్రయాణం అయింది. తను కుట్టిన ఊలు టోపీ కొడుక్కు తొడిగింది. నల్లని చొక్కా తొడిగింది. మొలకు గజ్జెలు కట్టింది. చేతిని వొత్తులు మెరుస్తున్నె. నెమ్మది నెమ్మదిగా చావ విరిగి పసుపురంగు తేలుతున్నాడు పాపాయి.

కొడుకు నెత్తుకుని తండ్రి దగ్గరి కెళ్ళింది.

"మాహం బ్రహ్మ నిరాకుర్యాం, మామా బ్రహ్మ నిరాకరోత్- అనిరాకరణమస్తు. అనిరాకరణం మేఅస్తు" అని మంచంలో పడుకుని అప్పావుధాన్లు గారు గొణుక్కుంటున్నారు.

"నాన్నా, వెళ్ళొస్తా" నంది రామసీత.

ఆయన ఏదో చెప్పబోయారు. లేచి కూచున్నారు. మాట తడబడ్డది. పిల్లవాణ్ణి తండ్రి చేతికి యిచ్చింది. మనమణ్ణి ఎత్తుకున్నారు. అమె తండ్రి కాళ్ళకు నమస్కరించింది. తండ్రి వొరుగైపోయాడు.

"అమ్మా,'నేను సన్యసిద్దామనుకుంటున్నాను' అన్నాడు.

"ఈ వయస్సులో వొద్దునాన్నా" అంది.

"ఇదేనమ్మా వయస్సు. నా తండ్రి యజ్ఞం చేశాడు నా తాత బ్రహ్మీభూతుడు. నా మాతామహుడు ఆధానం చేశాడు. నేను వైశ్యదేవం అయినా చెయ్యలేకపోయాను. సన్యసిద్దామని వుందమ్మా" అన్నాడు.

రామసీత గంభీరురాలయింది. రక్తమాభిన్యం లేనివంశం. ఆ ప్రతిష్ఠ యివాళ్టికీ ప్రజ్వరిల్లుతోంది. ఆమెకు దరిద్ర నారాయణమూర్తి గాంధీగారు గుర్తుకొచ్చారు.

"నాన్నా, వొక్క మాట చెప్పనా?" అంది.

"చెప్పమ్మా" అన్నాడు తండ్రి.

"మనిషి కంటి దేముడెవరు నాన్నా" అంది.

తండ్రి ఆశ్చర్యంతో, ఆనందంతో కన్నులరమోడ్చాడు.

"సాటి మనిషిని హింసించి, హింసించి చంపి ఎన్ని యజ్ఞాలు చేస్తే ఏం నాన్నా" అంది.

అప్పావుధాన్లు గారు తెల్లపోయారు.

"నీ వొళ్ళు మాత్రం ఏం బావుంది నాన్నా. సన్యసించకు నాన్నా" అంది.

## క్రీడారంగం క్విజ్ జవాబులు

(1) 'సర్ ఫ్రాంక్ వోరల్'
(2) హంగరీకి చెందిన "జూడిత్ పోల్గర్"
(3) మార్గరెట్ కోర్ట్ స్మిత్, 1961లో "కెన్ ఫ్లెచర్"తో కలిసి మిక్సెడ్ డబుల్స్‌లో, 1970లో స్త్రీల సింగిల్స్‌లో
(4) యాసిన్ మర్చంట్ (ఢిల్లీ '89)
(5) జూడీ షూలర్ (1972, మ్యూనిక్‌లో)
(6) లాలా అమర్‌నాథ్, సురీంగర్ అమర్‌నాథ్
(7) 1966 సం. మెయినుద్దౌలా గోల్డ్‌కప్‌లో (హైద్రాబాద్) వజీర్ సుల్తాన్ టీమ్ తరఫున
(8) సునీల్ గవాస్కర్, జెఫ్ బాయ్‌కాట్, సర్ గారిఫీల్డ్ సోబర్స్, అలెన్ బోర్డర్
(9) హార్స్ రైడింగ్, ఫెన్సింగ్, షూటింగ్, క్రాస్‌కంట్రీ రన్నింగ్, స్విమ్మింగ్
(10) ఉరుగ్వే

అప్పావుధాన్లు గారు మాట్లాడలేదు.

"నా ప్రాణాలు నీ మీదా, అమ్మ మీదా వుండి. ఇప్పుడు ఈ మహారాజు (కొడుకు) మీదానూ. నీ ఆరోగ్యం వారానికో మాటన్నా రాయించునాన్నా. మేం జవాబన్నా రాయమనుకో. నా కోసం మీ ఆరోగ్యం రాయించాలి నాన్నా" అంది.

"అలాగే అమ్మా" అన్నాడు తండ్రి. మాట్లాడలేకపోయాడు.

"సన్యసించ వొద్దు నాన్నా" అంది.

అవుధాన్లు గారు తల వూపారు.

"బయలుదేరలేయే"– అంటూ అన్నగారు వొచ్చారు. "వెళ్ళొస్తానే అమ్మా" అని చెప్పింది. పిల్లాణ్ణి తల్లి చేతికిచ్చింది. తల్లికీ, వొదిన గారికీ పాదాభివందనం చేసింది. తల్లి దీవించింది. వొదినగారు కుంకం బొట్టు పెట్టింది. బండీ ఎక్కింది. దార్లో అన్న–

"రామసీతా!" అన్నాడు.

తలెత్తింది.

"నీవు ధైర్యంగా వుండు. నీకేమే, మొగ బిడ్డ కూడా పుట్టాడు" అన్నాడు. మొగపిల్లాణ్ణి కంటే అక్కడితో మెట్టు ఎక్కినట్టు. కోర్టు కెళ్ళినా ధోకా లేదు అన్న మాట.

"నీవు ధైర్యంగా వుండు. ఆ పశువు, వాడెప్పుడూ అంతే. పిల్లాణ్ణి చూట్టానికైనా తల్లీ, కొడుకూ యిద్దర్లో ఒక్కరన్నా రాలేదు. వాళ్ళ వరస తెలుస్తూనే వుంది."

రామసీతకు ఏమనాలో తోచలేదు. అన్న కేసి చూస్తోంది.

"నీకేం ఫరవాలేదు. నీవు ఏమీ చెయ్యవు. ఏం చేసినా నేనున్నంత కాలం మరేమీ యిది లేదు" అన్నాడు.

"నాన్నా, అమ్మా కులాసా రాయవుట్రా" అంది ఆమె.

అత్తారింటి కొచ్చింది. ఆంజనేయులు ఊళ్ళోలేడు. ఎక్కడికో నాటకాలకని వెళ్ళాడు. కనకమ్మ వుంది. ఆవిడ దృష్టి తీసింది. ఎర్రనీళ్ళు తీసిపోసింది. ఉయ్యాల తొట్టి వేశారు.

బారసాల జరిగింది. అందరూ వచ్చారు. ఎల్లాగో అల్లా వోపిక చేసుకొని అప్పావుధాన్లుగారు కూడా వొచ్చారు. బారసాల పీటల మీద ముత్తవ పాపాయికి రెండెకరాలు చదివించింది. తాతగారు అల్లుడికి ఏరికోరి ఖద్దరు పంచెలు తెప్పించి మరీ పెట్టారు. అల్లుడు మారాడని ఆయనకి ఏం తెలుసు? ఎప్పుడో కూతురు చెప్పిన మాట గుర్తుంది ఆయనకు- అంతే.

* * * *

ఆంజనేయులుకు కొత్త పిచ్చి పట్టుకుంది. నాటకాలు, రాటం, ఏకులు, ఆసు, చిలపలూ మూలపడ్డాయి. వాకిట్లో ఓ పాత తుక్కు మోటారు ఒకటి వెలిసింది. దాన్ని అతను అన్ని అడ్డగోలు డొంకల్లోంచీ నడిపించుకు వచ్చాడు. ఇప్పుడతను కారు తోలగలడు. చిన్న సర్వీస్ ఒకటి పెట్టాట్ట.

కాపరం బస్తీకి తరలింది.

రామసీత వీపు గట్టిదనాన్ని పరిశీలించుకోవలసిన రోజులు వచ్చాయి. ఆంజనేయులు ఓ పట్టాన ఇంటికి రాడు. వొస్తే ఒకటి రెండు రోజులు కదలడు. ఎప్పుడూ చిరచిరలాడుతూ వుంటాడు.

రామ్మూర్తి (కొడుకు) అల్లరి చేస్తుంటే అతనికి ముద్దురాదు. కోపం వస్తుంది. రామసీతకు కోపం రాదు. ముద్దు వస్తుంది.

"వీడి గజ్జెల తాడు ఏం చేశా?" అన్నాడొక రోజు భార్యతో.

"జాగర్తగానే వుంది. ఏం?" అంది రామసీత.

"కావాలి"

"ఎందుకు?"

"డబ్బులు పుట్టించుకు రావాలి".

తాకట్టు పెడ్తారా, మంచి మాటే, ముందే చెప్పారు. నయం".

ఆంజనేయులు బలవంతాన ఆమె పెట్టె తీయబోయాడు. రామసీత అడ్డం వెళ్ళింది. ఆమెనొక్క తోపు తోశాడు. మళ్ళీ అడ్డం వెళ్ళింది. ఆంజనేయులుకు కోపం వచ్చింది కొట్టాడు.

దెబ్బతిన్న రామసీత త్రాచుపాము అయింది. కాని వెంటనే తలవంచుకుంది.

"ఏమైనా సరే వాడివి నేనివ్వనండీ" అంది ఏడుస్తూనే.

"నీ అబ్బ సొమ్మా?"

నోరు జారింది ఆంజనేయులికి అనేసాడు.

"ఆ నా అబ్బ సొమ్మే" అంది రామసీత నిప్పులు కక్కుతూ.

చేసేది లేక ఆంజనేయులు వెనుకడుగు వేశాడు. తన మెళ్ళో గొలుసు తీసి యిచ్చింది రామసీత మొగుడికి. ఆంజనేయులు ' నిర్విణ్ణుడైనాడు. పుచ్చుకోడమా, వద్దా అనుకున్నాడు. వొద్దనుకున్నాడు. తీసికెళ్ళి భార్యకిద్దామని లేచాడు. అవసరం నెత్తెక్కి తొక్కుతోంది. కారుకి టైరు కొనాలి. దర్జాగా తీసుకున్నాడు. చొక్కా తొడుక్కుని వెళ్ళిపోయాడు. అత్తగారు కిమిన్నాస్తి కళ్ళప్పచెప్పి చూస్తూ వూరుకుంది.

రామ్మూర్తికి రెండేళ్ళు నిండై. ప్రతి వాళ్ళనూ తిడతాడు. కొడతానంటాడు. కర్రముక్క పుచ్చుకుని బయలుదేరుతాడు. ఎప్పుడూ దిసమొలగానే వుంటాడు.

"ఓ రామయ్య తండ్రీ నే వేగలేకపోతున్నానురా నీతో" అంటుంది. రామసీత.

"అమ్మా అమ్మా, వాళ్ళబ్బాయిని కొట్టిరానా?"

"తప్పు" అని కళ్ళు పెద్దవి చేస్తుంది రామసీత. ముక్కు మీద వేలు వేసుకుంటుంది.

"తప్పా?"

తెల్లపోతుంది. రామసీతకు తన కొడుకు కొడతా నని కర్రపుచ్చుకున్నప్పుడల్లా ఆమె ప్రాణాలు రువ్వు, రువ్వుమనేవి.

వో రోజున ఆంజనేయులు కూర్చుని వున్నాడు. రామ్మూర్తి "నాన్న, నాన్న" అంటూ దగ్గరికి వెళ్ళాడు. ఆంజనేయులు ఏదో తీవ్రంగా ఆలోచిస్తున్నాడు.

"నాన్నా, వాళ్ళబ్బాయిని కొట్టి రానా?"

ఊ!"

రామ్మూర్తి లేచాడు. కర్రముక్క తీసుకున్నాడు. రామసీత ఇదంతా చూచింది. దబదబా వొచ్చింది.

"ఎక్కడికిరా?"

"ఆల్లింటికి"

"ఏడిశావు దా. నీకు జెండా చేసి పెట్టనా...."

"జెండా. జెండా. చేచి పెట్టు".

చీర ముక్క తుంచింది . మంచంలోంచి కాస్త నులక కోసి తెచ్చింది. ఎల్లాగో అల్లా జెండా చేసి ఇచ్చింది. రామ్మూర్తి నవ్వుతున్నాడు. జెండా చేతికి

# ఒక్క దణ్ణం

రాగానే కిలకిలా నవ్వాడు. ఎగిరి గంతేశాడు. 'జై' అంది తల్లి. రెట్టింపు అల్లరితో 'జై' అని అరిచాడు, కొడుకు.

"ఎవర్నీ కొట్టకూడదు" అంది.

"జెండాతో కూడానా?"

"ఆ కొడితే జెండా కోప్పడుతుంది".

ఆంజనేయులు "బాగానే వుంది" అన్నాడు. గొంతికలో ఏ రసమూ ప్రస్ఫుటం కాలేదు. మాట్లాడకుండా రామసీత వెళ్ళిపోయింది.

మైనరు వున్నాడు గనుక ప్రామిసరీ నోట్లకు డబ్బులు రాలటంలేదు. పగడాల తావళమూ, పుస్తెలతాడూ, ముసిలమ్మ రుద్రాక్షల తావళమూ హారతి కర్పూరం అయింది. రైతు దగ్గరకి వెళ్ళి పై సంవత్సరం పంట కూడా తెచ్చుకొని తగలేయడం అయింది. ఆ మోటారుకారు "తేతే" అంటుందే కానీ తీసుకో అని ఒక్కనాడు అనదు. కారు కింది కర్పవుతోందో, మరేమవుతోందో గాని, బూడిదలో పన్నీరు చాలా పోశారు.

"జెండాకు జై"- రామ్మూర్తి అరుస్తూ ఆడుకుంటున్నాడు.

అప్పావుధాన్లు గారికి సుస్తీగా వుందని వుత్తరం వచ్చింది. ఆంజనేయులు వూళ్ళో లేడు. రామసీత కుప్పకూలింది. కనకమ్మ కాలు కాలిన పిల్లిలా తిరిగింది. నుంచో లేదు. కూచో లేదు.

"జెంకు జై!"

"రాముడూ, దా" అంది రామసీత. వొచ్చాడు.

"అరవకూడదు"

"నువ్వే చెప్పావుగా"

"ఇప్పుడు అరవకూడదు. తాతయ్యకు సుస్తీగా వుందట".

"అమ్మా, అరిస్తేనే పోతుంది. ఇందాక మేకపిల్ల భయపడిపోలా?"

రామసీతకు నవ్వు రాలేదు. 'అరవకూడదమ్మా' అంది. గదిలోకి వెళ్ళి రెండు మూడు చీరలూ, పిల్లాడికి బట్టలూ తీసుకుని మూట కట్టింది. కనకమ్మ వచ్చి సావిట్లో కూచుంది. ఆవిడ మొహాన కత్తి వేస్తే నెత్తురు చుక్క లేదు. ఎంత ఇదైనా రక్తసంబంధం, తల్లితోడు. పేగు తోడుతుంది. అన్నకు ఆ వయస్సులో సుస్తీ అంటే ఏమిటి? కళ్ళనీళ్ళను అపుకుంటుంది కనకమ్మ.

"బయలుదేరవూ అత్తయ్యా" అంది రామసీత.

"వాడు లేడే అమ్మా" అంది అత్తగారు.

"నేనుండలేను పోతున్నాను" అంది రామసీత.

వెళ్ళగానే కార్డుముక్క రాయి! వాడు రాంగానే నేనూ వొస్తానంది కనకమ్మ.

"వొక్కెతవూ ఎలా వెళ్తా" వంది మళ్ళీ.

ఈ వంకను ప్రయాణం ఆగుతుంది కాబోలు ననుకుంది రామసీత.

"నోరుందికదా. అడుగుతాను, వెళ్తాను."

"బస్సుమీదే వెళ్తావా?"

"ఆ"

"......"

"నాపెట్టి అడుగున అయిదు రూపాయలు దాచా నిన్నాళ్ళూ. అది తీసుకు వెళుతున్నాను. మీ అబ్బాయితో చెప్పండి. వారిని కూడా ఓసారి రమ్మని చెప్పండి. కూతురు నిచ్చుకున్నా, మేనమామే. వొస్తే ఎవ్వరూ నవ్వరు" అంది. పిల్లాణ్ణి చంకనేసుకుని మూట పుచ్చుకుని బయలుదేరింది. సందు చివరిదాకా అత్తగారూ వచ్చింది. కోడలు అన్న చివరి మాటకు ఆమెకు భగ్గుమంది. ఐనా, ఇప్పుడు కాదని తమాయించుకుంది. "పిల్లాడు పుట్టినప్పుడు రాలేదని దెప్పడం, ఎంత ముసలిదాన్నైనా అర్థంకాకపోదు" అనుకుందామె.

తన యింటికి చేరేటప్పటికి వీధివాకిట్లో పెట్టుకుని ఏడుస్తూంటారేమో అని ఆమె బాధపడింది. చూపులన్నా అందుతయ్యో అందవో అని మధనపడింది. 'ఈ వయస్సులో తల్లి–' యిది గుర్తుకొచ్చి మరీ మరీ ఇదయింది. బిక్కమొహం పడ్డది.

తల్లి బావురుమంది. అప్పారావుధాన్లుగారు, ఆసన్నమృత్యువు, మంచాన్ని అంటిపెట్టుకుని వున్నారు. స్పృహ ఏమీ చెడలేదు. విరేచనాలు ప్రారంభమయినవి. పోసిన మందులు ఒంట పట్టడంలేదు.

"అమ్మాయి వొచ్చిందా?" అన్నారు.

"ఆ వొచ్చా నాన్నా"

"వొచ్చావా అమ్మా దా"

వివస్త్రుడు, నులక మంచం మీద గోనెపట్టాలో పడుకుని వున్నాడు. వేసే పాతిళ్ళగుడ్డ వేస్తున్నారు. తీసేది తీస్తున్నారు.

"నీ పిల్లాడేడి?"

"ఇడుగో"

"తాతయ్య!" అని కొడుక్కి చూపించింది రామసీత.

"తాతయ్యా!" అన్నాడు రామ్మూర్తి.

తాతగారు కళ్ళెత్తి చూచారు. "నాన్నా, తాతయ్యకు సుస్తీ" అంది రామసీత. ఏడుస్తోంది.

"జెండాకు జై"– అరిచాడు రామ్మూర్తి.

"తాతయ్యా"

"ఊ"

"పోలా"

అందరూ నవ్వారు. తాతగారు నవ్వారు. రామసీత 'జై' అని అరిస్తే పోవటం ఏమిటో విప్పి చెప్పింది. వోరి భడవా అని అందరూ అంగలార్చారు. అప్పావుధాన్లు నవ్వారు. వెలిసిపోయిన గుడ్డ లాగుంది ఆ నవ్వు.


వైద్యుడు శేషాచార్లు వచ్చాడు. నాడి చూచాడు. పూర్ణిమ దాటదని చెప్పాడు. ముసిలమ్మ గొల్లుమంది.

మర్నాడు తండ్రి దగ్గర రామసీత కూచుంది. మిగతా అందరూ భోజనాలు చేస్తున్నారు. రోగిదగ్గర వుండటం, మిగతావాళ్ళు గబగబా అన్నాలు కానివ్వడం రివాజు అయింది.

"అమ్మా"

"ఏం నాన్నా"

"ఇవాళదాహం ఒకటి కొత్తమ్మా"



అల్లాగా అంది రామసీత ఉద్ధరిణితో కాసిన్నీళ్ళు గొంతుకలో పోసింది

"అమ్మా"

"ఓయ్"

"ఇహ నేను సన్యసించవచ్చా అమ్మా"

రామసీత తెల్లబోయింది తానువద్దన్నది గుర్తొచ్చింది అందువల్లనే ఆగాడు కాబోలు తండ్రి అనుకుంది పెద్ద నిట్టూర్పు వచ్చింది మొహం గమ్మత్తుగా మారింది

"సన్యసించాలని వుందా నాన్నా?" అంది ఆ మాట అనటం అనవసరం అయినా ఆగలేక అంది

"ఆ రోజున–"

"అర్థమయింది నాన్నా"

"దొడ్డి వసారాలో పడుకుని వున్నాను నువ్వు వెళ్తూ వెళ్తూ వద్దన్నావు అప్పుడు ఎదురు చెపితే ఎక్కడ శపిస్తావో అనిపించిందమ్మా" అన్నాడు

రామసీతకు కళ్ళంబడి నీళ్ళు వచ్చాయి చెరుగుతో తుడుచుకుంది

"నీ వుసురు నాకు తగలకూడదు తగలనీకు–"

"అదేం మాటలు నాన్నా–" అంది రామసీత తండ్రి వినిపించుకోలేదు ఆయన చెప్పదలచుకున్నది చెప్పేస్తున్నాడు ఇక ఆగదు ఆ ప్రాణి

"మీ అమ్మ పేరనున్నది నీ పేర పెట్టించా తేతే అని రేపు వాడెక్కడ నిన్ను చంపుతాడో అని నీవు అమ్మడానికి వీల్లేకుండానూ, నీ పిల్లాడికి చెందేట్టూ రాయించా " అన్నాడు

రామసీత కొత్తలో కంలో వుంది తనని తల్చుకుని తండ్రి ఎంత కుళ్ళి కుళ్ళి ఏడ్చాడో, తండ్రి ముఖం పరీక్షగా చూచింది తపశ్శక్తి సంపన్నులయిన కళ్ళు, మాటలభావతను ఎరగని ఆ కళ్ళు యిటికరాయి ముక్కల్లాగా వున్నాయి

"అమ్మా!"

"ఆఁ"

"నన్నేమీ శపించకు" అని ఏడ్చాడు అప్పావుదాన్లుగారు అన్నగారు ఫోంచేసి వచ్చి చూచాడు తప్పిద్దామని అనుకుని కూడా ఏమి చెయ్యలేకా, ఆ దృశ్యం చూడలేక తలవంచుకుని బరువుగా వెళ్ళిపోయాడు

"జెండాకు జై" రామ్మూర్తి అరుస్తూ వొచ్చాడు తల్లి తాత మంచం దగ్గర వుంది

"తాతయ్యకు ఇంకా తగ్గలా" అన్నాడు

"వోరి భడవా" అన్నారు తాతగారు అది వారి ఆశీర్వచనం

అప్పావుధాన్లుగారు సన్యసించారు బ్రహ్మీభూతులూ అయ్యారు వారి చావు పెళ్ళితో సమానం ముసిలమ్మ మాటేగానీ, పచ్చని పండు ముత్తయిదువ పార్వతీదేవికి చేటు వచ్చింది కానీ, ఆయనకేం మహారాజు అన్నారు అందరూ

ఆంజనేయులు, కనకమ్మ వొచ్చారు వెళ్ళారు రామసీత మొగుడితో పాటు వెళ్ళలేదు తల్లికోసం అని వెళ్ళిపోయింది ఆంజనేయులుకి ఆస్తి వొచ్చిన సంగతి తెలిసింది అతనికేమి సంతోషం రాలేదు మనిషి చిక్కిపోయాడు వెనకటి నేవళంలేదు తోస్తే పడేట్టున్నాడు ఇంటికి అల్లుడు వచ్చినట్టు రాలేదు ఏదో, ఎవరో వచ్చినట్టు వచ్చాడు మేనమామ పోయాడని అతను ఏడ్చాడు కాని, ఏడ్చానని చెప్పినా ఎవరూ నమ్మేట్టులేదు దశమారింది

వొస్తావా? అనడిగాడు ఆంజనేయులు బార్యను

ఎల్లా రాను చెప్పండి అంది రామసీత

రామసీత మొహాన నవ్వూ నిండూ లేదు ఎండి వాడిపోయి వుంది

కోడలుందిగా అమ్మా అయినా ఆడ కూతుళ్ళు ఎన్నాళ్ళుంటారేం? ఆస్తి ఇచ్చిన తల్లయితే వుంటారేమొ" అంది కనకమ్మ అక్కడా, అక్కడా, నోరుందికదా అని అన్నట్టున్నె ఆ మాటలు ఎవరూ పట్టించుకోలేదు వాటిని

తల్లీ, కొడుకూ వెళ్ళిపోయారు

రామసీత పుట్టింట్లోనే వుండిపోయింది

* * * * * *

రెండు మూడు నెలలు గడిచై! ముసిలమ్మ మరి మంచం దిగలేదు ఆవిడా రోజులు వెళ్ళదీస్తోంది

చిన్నప్పుడు తల్లి చేసిన దానికి తిరిగి చేసి రుణం తీర్చుకుంటోంది రామసీత

మనోహరమైన ప్రవాదలు గాలిలో తేలి వొస్తున్నవి

రామసీతకు అక్కడ ఎవడో వున్నాడట వాణ్ణి విడిచి రాలేదట దీనికి ఇంట్లో అందరూ హర్షించారుట అందుకే అల్లా ఆస్తి రాసి ఇచ్చారట లేకపోతే కాపరానికి రాదా అనట

రంకు కట్టడం తేలిక మరొకరికి రంకు కట్టుతూంటే చెవులు దోర పెట్టుకుని వింటుంటారు ఇకిలిస్తారు పోతారు నమ్మితే నమ్మనూ నమ్ముతారు ఆలోచించరు ఆలోచిస్తే ఆ వెకిలి తృప్తి పోతుందేమో అని భయం

కట్టబడిన మనిషి?


రామసీత చెవులనూ పడ్డవి ఆ మాటలు ఆమె ఏమనుకుందో ఏమో పెదవి విప్పలేదు

తల్లిక్కాస్త నయంగా వుంది 'నేసిహ ఇంతేనమ్మా కాపురం చెడగొట్టుకోకు అందావిడ వెళ్తాలెస్తూ అంది రామసీత వెళ్ళకపోతే ఏమన్నాడు అన్నగారు వొదినగారు ఎటూ అనలేక పోయింది ఆవిణ్ణి అన్నవాళ్ళు పురుగులు పడి చస్తారని కసితీరా అంది ఆమె ఆడబిడ్డలు వెనకేసుకొచ్చి అన్నదంటే నిజమై వుంటుందనైనా అనుకోదు కాబోలు ప్రపంచం

తల్లో కూతుర్ని బలవంతాన ప్రయాణం చేయించింది తల్లిని విడిచి కూతురు వెళ్ళలేకపోయింది ఎదురు గాలిలో ముందుకెళుతూన్న జెండా లాగా ఆమె అత్తింటికి వెళ్ళింది

పాత్ర సామగ్రి కూడ సర్వమంగళం అయింది ఓ పంచ నుంటున్నారు మరో పైపంట కూడా ముందే తెచ్చి అప్పులు కొన్ని తీర్చారు వొకటో రెండో పరాలున్నై రామసితను చూచి అత్తగానీ, మొగుడు గానీ ఆదరించ లేదు సత్రంలోకి ఎవరో వచ్చి వెళుతుంటే చూచినట్టు చూచారు

'యిల్లా వున్నారే మంది రామసీత మొగుణ్ణి ఆంజనేయులు వులకలేదు, పలకలేదు ఆ రాత్రి ఎల్లాగో అల్లా మూతుడుచు కున్నారు ఉప్పు వుంటే పప్పులేదు పులుసుంటే కారం లేదు ఆ రాత్రి



బార్యాభర్త_లు ఎడమొహం పెడమొహంగానే వున్నారు

భర్త_గదా అని దగ్గరకు పోబుద్ధి పుట్టలేదామెకు చేసుకున్న భార్య కదా అని అతనూ పిలువలేదు చాప పరుచుకుని, కొడుకుని దగ్గరెట్టుకుని పడుకుంది పసి వెధవ జెండాను పట్టుకునే పడుకున్నాడు

తెల్వారింది దుద్దులూ, ముక్కుపుడకలూ తీసింది అత్త_గారి చేతికిచ్చింది

'ఎందుకు?

కావలసినవి కొనుక్కుందాం అంది రామసీత

"నాకు తెలీదు మీ ఆయనకు ఇవ్వు అయినా ఇవేం చాలుతై?

"మంగళ సూత్రం ఉందిహ' అంది

"అది కూడా తీయాలనుకోకు తల్లీ వాడింకా నన్ను దాటేయాలి నీకు పుణ్యముంటుంది' అంది అత్త_గారు ఏడుస్తూ_న్న గొంతికతో

రామసీత నొచ్చుకుందో, ఏమయిందో తెలీదు ఆమె ఏ వుద్దేశ్యంతో ఆ మాట అందో అది దుమ్ము అయింది

భర్త_కు ఆ రెండూ ఇచ్చింది 'అక్కర్లేదు' అన్నాడతను ఆంజనేయులు గొంతిక పొడి అరి పోయింది అల్లా మాటలు వొస్తూ_న్నె_ రాత్రి తను పరకాయించి చూడలేదు బూడిద గుమ్మడికాయ రంగు వొస్తో_ంది మనిషి ఎండి పోతున్నాడు

"మీ ఇష్టం" అని వాటిని అక్కడే పెట్టింది ఇవతలకి రాబో తూంది

"వాడు వెళ్ళమంటెనె వచ్చావా?" అన్నాడు దగ్గుతెర వచ్చింది కళ్ళు వుమ్మేశాడు. ఆయాస పడుతున్నాడు

"వాడెవడు అంది రామసీత

"అదే – నీ కొత్త_ మొగుడు"

రామసీత భరించ లేక పోయింది వెనక్కు తిరిగింది ఆంజనేయులు మళ్ళీ దగ్గి కళ్ళి వుమ్మేశాడు

ఇంట్లోకి వచ్చింది గాంధీగారి బొమ్మా, రాముడి బొమ్మా ఇంకా బజారు కెళ్ళలేదు వోమూల మేకుని అంటి పట్టుకున్నవి ఆమె కొడుకుని ఎత్తు_కుని సరాసరి అక్కడికి వొచ్చింది పరాలకు దణ్ణం పెట్టింది తల్లితో పాటు కొడుకూ దణ్ణంపెట్టాడు

'పరాత్పరా చాలు ఈ మాటలు' అంది గొంతిక వొణికింది 'వైధవ్యం వచ్చినా సంతొషిస్తా_ను ఈ కాపరానికి ఒక దణ్ణం" అనుకుంది లెంపలు వేసుకుంది కొడుకూ తల్లిని చూచి లెంపలేసుకున్నాడు

ప్రభూ, ఒక్క దణ్ణం అని నిట్టూర్చింది రామసీత

(1946 – 1947 వ్యయ ఉగాది సంచికనుంచి)

●




**సింగిల్ విండో చాలదు డబుల్ డోర్ కావాలి!**

ఇది ఓ వాగ్బాణం అనుకోండి దీన్ని మరో వాగ్బాణంతో మీరు ఉపసంహరించాలి– ఆ "రిపార్టీ" గుచ్చుకోవాలే గాని బాధించకూడదు. రసభరితంగా వుండాలే గాని అశ్లీలం కొట్టవచ్చి నట్లుండరాదు. కార్డు మీద మాత్రం రాయాలి. ఈ వాక్యం పైన రాసి మీ ప్రతి వాక్యం దాని క్రింద రాయండి. మీ' పూర్తి_ చిరునామా ముఖ్యం. ప్రచురించిన రెంటికి రు. 25, రు. 15 చొప్పున బహుమతి వుంటుంది!- ఈ విషయంలో సంపాదకునిదేతుది నిర్ణయం.

## *5-2-'90* లోగా అందేలాగా రిపార్టీలు పంపించాలి

చాలా మంది వెంటనే "రిపార్టీ"ల వర్షం కురిపించారు. కొన్ని మాత్రం ఎంపిక చేసి వేస్తు_న్నాం. బహుమతులు పొందిన రెండూకాక– మరికొన్ని యిక్కడ వేశాము. తతిమ్మా వారి "వాగ్బాణాలు" స్థలాభావం చేత వేయలేక పోయాం. లాటరీ తీసి కొందరి పేర్లు మాత్రం వేస్తు_న్నాం! ఒకసారి బహుమతి రాలేదని నిరుత్సాహపడక మళ్ళీ ప్రయత్నించండి.

– ఎడిటర్

"సే సారీ అండ్ బి హ్యాపీ!"

* రు. **25** బహుమతి పొందిన రిపార్టీ :

### "పార్టీ మార్చి సే సారీ అండ్ గెలిచి బి హ్యాపీ!"

-ఎన్. నారాయణరెడ్డి (అనంతపురం)

* రు. **15** బహుమతి పొందిన రిపార్టీ :

### "సారీ చెప్పడమా? అది మా వంశ చరిత్రలోనే లేదు. అయామ్‌సారీ!"

-టి. విజయలక్ష్మి (గుర్తూరు)

### మరికొన్ని వాగ్బాణాలు

"యూ...బ్రింగ్ శారీ అండ్ ఐ బి హ్యాపీ!"

- వి.కె.విశ్వనాధ్ (వరంగల్)

"అయిన ఆలస్యానికి సారీ, అందించే ఆనందానికి హ్యాపీ!"

-వి.వి. పార్వతీశం (వరంగల్)

### లక్కీ పేర్లు

సురేష్‌కుమార్ (నెల్లూరు), పి. పవన్‌కుమార్ (హనుమకొండ), టి. రవిందర్ రెడ్డి (కొత్తవాడ), ఋషి (హిమాలయ), భానుప్రసాద్ (ఏలేశ్వరం), ఎన్.ఆర్. సుబ్రమణ్యం (సత్యనారాయణపురం), రఫీ (అయితానగర్), బి. రాధాకృష్ణ (వరంగల్), ఎస్. శ్రీనివాసమూర్తి (నెల్లూరు), ఎ. శారద ( హైదరాబాద్), కె. శ్రీవాణి (గుళ్లపల్లి), వి.ఎన్. ప్రియదర్శిని ( పోరుమామిళ్ల).